---

## బడలెను పానుపు పరచరే

ప: బడలెను పానుపు పరచరే అడుగరే యిదియేమియని చెలులు

చ: చెలవ చెమటలు మై జిప్పిలీని అలసి వచ్చినాడు నే డదే విభుడు

చలువగా గప్పురము పై జల్లగదరే వెలయ సురటిగొని విసరరే

చ: పొనుగు నిట్టూరుపుల బుసకొట్టీని పనిసేసి వచ్చినా డప్పటి విభుడు

తనివార చల్లని గంధము మెత్తరే నినుపుగ బన్నీరు నించరే

చ: దాగక దప్పి మోవులు దడిపీని కాగి వచ్చినాడు శ్రీ వేంకటవిభుడు

పాగి వాసించినబాగా లియ్యరే చేగదేర నన్ను నేలె సేవలెల్లా జేయరే

www.telugulyrics.org



Contributed By: Somayajulu Sistla